ప్రజాశక్తి

మంగళవారం 25 నవంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

బూడిద లారీల డ్రైవర్లు, ఓనర్లు అరెస్టు

- లోడు కోసం రోడ్డుపై బైఠాయించి నిరసన
- మద్దతు తెలిపిన సిఐటియు నేతలు

లారీలు నిలిపి నిరసన తెలుపుతున్న డ్రైవర్లు, ఓనర్లు, సిఐటియు నేతలు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మహేష్

ప్రజాశక్తి - జి.కొండూరు, మైలవరం : తమకు కూడా బూడిద లోడింగ్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన లారీ డ్రైవర్లను, మద్దతుగా నిలిచిన సిఐటియు నేతలను సోమవారం అరెస్టు చేశారు. వారిని పోలీసుస్టేషన్లకు తరలించారు. ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామ శివారులో విజయవాడ – భద్రాచలం జాతీయ రహదారిపై ఎన్‌టిటిపిఎస్ బూడిద చెరువు లారీలను డ్రైవర్లు అడ్డగించారు. ఇబ్రహీంపట్నం బూడిద చెరువులో ఆ మండలానికి చెందిన లారీలకు మాత్రమే లోడులకు అవకాశం ఇస్తున్నారని, కానీ తమకు ఇవ్వడంలేదని ఆందోళన నిర్వహించారు. బూడిత లోడుతో వస్తున్న లారీలను జాతీయ రహదారిపై నిలిపివేసి బైఠాయించారు. డ్రైవర్లకు మద్దతుగా సిఐటియు నేతలు పాల్గొన్నారు. గతంలో ఇబ్రహీంపట్నం బూడిద చెరువు వద్ద స్థానిక లారీ డ్రైవర్లకు అవకాశం ఇవ్వాలని పెద్దఎత్తున చేసిన దీక్షలో తాము కూడా పాల్గొని నిరసన తెలిపామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమకు అక్కడ లోడింగ్‌కు అవకాశం ఇవ్వటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి లోడు తీసుకుంటామని చెబుతున్నా వినడం లేదని, ఎంఎల్‌ఎ సంతకంతో కూడిన లెటర్ తమ వద్ద ఉన్నా అక్కడ ఉన్న లారీ యజమానులు వినడం లేదని వివరించారు. ఏళ్ల తరబడి ఇదే వృత్తిని నమ్ముకున్న తాము అప్పులు చేసి లారీలను కొన్నామని, తీరా లోడులు లేకపోవడంతో కిస్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించనిదే ఆందోళనను విరమించేది లేదని డ్రైవర్లు, సిఐటియు నేతలు తెగేసి చెప్పటంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేసి మైలవరం, రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్, లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు పావులూరి గోపి, లారీ ఓనర్ గణేష్, డ్రైవర్లు తిరుపతి భాస్కరరావు, రావూరి గోపి, గాదే చిరంజీవి తదితరులు ఉన్నారు.

సంఘీభావం తెలుపుతున్న నేతలు

ప్రజాసంఘాల నేతల సంఘీభావం

మైలవరం పోలీసుస్టేషన్లో ఉన్న లారీ ఓనర్లు, డ్రైవర్లను ప్రజాసంఘాల నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ ఉన్నారు.

నియోజకవర్గ లారీ డ్రైవర్లందరి లోడు సౌకర్యం కల్పించాలి
సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్

డ్రైవర్ల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పరిష్కరించాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డ్రైవర్లకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా లారీలు లోడింగ్ జరగక డ్రైవర్లు, యజమానులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డ్రైవర్లకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో యజమానులు ఉన్నారని చెప్పారు.

నిలిచిన బూడిద లారీలు

సాయం... అన్నదాత సుఖీభవ ఇవ్వండి

- అక్రమార్కులపై చర్యలు తీసుకోండి
- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పంటల పెట్టుబడి సాయానికి ప్రభుత్వం రెండో విడత విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం నగదు తమ బ్యాంకు ఖాతాల్లో జమవ్వలేదని రైతులు వాపోయారు. అర్హులైన తమకు పథకాన్ని వర్తింపచేయడానికి చర్యలు తీసుకోవాలని పంట నష్టపరిహారం జాబితాలో తమ పేరు నమోదు చేయించాలని పలువురు రైతులు జిల్లా అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతిపత్రాలు అందించారు. గుడివాడ మండలం బిళ్లపాడుకు చెందిన బుజ్జర్లమూడి సుందరరావుతోపాటు గుడివాడ పట్టణం, గూడూరు మండలం మల్లవోలుకు చెందిన ఇద్దరు రైతులు వినతులు అందించారు. మొంథా తుపానుకు వరిపైరు నేలవాలి నష్టం వాటిల్లినా పరిహారం జాబితాలో తన పేరును నమోదు చేయలేదని చల్లపల్లి మండలం మాజేరుకు చెందిన రైతు మోతుకూరి రమేష్ వినతిపత్రం అందించారు. భర్త చనిపోయి ఒంటరిగా ఉన్న తనకు పింఛన్ మంజూరు చేయాలని మచిలీపట్నం మండలం చినకరగ్రహారం గ్రామానికి చెందిన చక్కా నాంచారమ్మ కోరారు. గుడివాడ పట్టణం బేతవోలులో క్రిస్టియన్ శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సిహెచ్.జగజ్జీవన్‌రావు, కె.స్వతంత్రరావు కోరారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

గన్నవరం మండలం బుద్దాల పాలెంలో అక్రమాలకు పాల్పడిన బుక్ కీపర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పుచ్చలపల్లి సుందరయ్య, మీనాక్షి గ్రూపు సభ్యులు అధికారులను కోరారు. తనకు నష్టం కలిగించించిన మండల, గ్రామ సర్వేయర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆక్రమణకు గురైన తన భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామానికి చెందిన రెడ్డి శ్రీదేవి వినతిపత్రం అందించారు. పామర్రు గ్రామ పంచాయతీకి చెందిన మంచినీటి బావిని అక్రమించి ఇల్లు నిర్మించుకున్నారని, ఆక్రమణను తొలగించాలని ఆ గ్రామానికి చెందిన గుంటూరు దినకర్, 2019లో అదృశ్యమైన పామర్రుకు చెందిన రాళ్లబండ దుర్గాశాస్త్రి కేసును విచారించాలని వల్లూరు కుమార్ వినతిపత్రం అందించారు. తన భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మచిలీపట్నానికి చెందిన యార్లగడ్డ సత్యనారాయణ కోరారు.

వార్త మెయిన్‌లో

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు రచించిన పుస్తకాన్ని 'ఏన్నాళ్లీ అన్యాయాన్ని సహించాలి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

కౌలు రైతు చట్టాలను సవరించాలి

మంత్రికి ఎపి కౌలు రైతు సంఘం నేతల వినతి

ప్రజాశక్తి - ఘంటసాల : కౌలు రైతు చట్టాలను సవరించి ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా నాయకులు సోమవారం ఘంటసాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రం అందించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిందని, కానీ 2024లో దీనిని అమలు చేయలేదని అన్నారు. 2025లో భూ యజమానులకు రెండుసార్లు రూ.14 వేలు సాయం అందించినా కౌలుదారులకు మాత్రం ఇంతవరకు అమలు చేయలేదన్నారు. గుర్తింపు కార్డు లేకపోయినా వాస్తవ సాగుదారులకు కూడా పెట్టుబడి సహాయం వెంటనే అందించాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతు చట్టాలను మార్చాలని కోరారు. రూ.2 లక్షల వరకు హామీలేకుండా వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలని కోరారు. మొంథా తుపాను దెబ్బతిన్న ధాన్యాన్ని నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఎస్‌కెలో తీసిన తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. దీనిపై మంత్రి... కౌలు రైతు సంఘం నేతలతో మాట్లాడుతూ అర్జీలో పొందుపరిచిన సమస్యలు ఇప్పటికే ప్రభుత్వం దష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, ఘంటసాల, చల్లపల్లి మండలాల కార్యదర్శులు మేడంకి వెంకటేశ్వరరావు, కోలా హరిబాబు, సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా, భలే రమేష్, మోపిదేవి మండల కార్యదర్శి ఎం.సురేష్ పాల్గొన్నారు.

'రైతన్నా...మీకోసం'కు మంత్రి శ్రీకారం

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "రైతన్నా.. మీకోసం" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మండలి బుద్ధప్రసాద్, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, డైరెక్టర్ డాక్టర్ మంజూర్ జిలాని సామూన్, జెసి ఎం.నవీన్, జనసేన నాయకులు మండలి వెంకట్రామ్, ఎఎంసి చైర్మన్లు తోట కనకదుర్గ, కొల్లూరి వెంకటేశ్వరరావు, దోనేపూడి సీతారామయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టిడిపి నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినంపూడి భాను ప్రకాష్, వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న పంచకర్ల రంగారావు తదితరులు

పట్టాభిసీతారామయ్య జీవితం ఆదర్శం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభిసీతారామయ్య జీవితం నవతరానికి ఆదర్శమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పట్టాభిసీతారామయ్య 146వ జయంతి సందర్భంగా మచిలీపట్నంలోని ఆయన విగ్రహం వద్ద మంత్రి కొల్లు నివాళులర్పించారు. సీతారామయ్య ఆంధ్రా బ్యాంకు, కో-ఆపరేటివ్ సంస్థలను ఏర్పాటు చేసి సామాన్యులకు తోడుగా నిలిచారన్నారు. ఆ మహనీయుని స్మారక భవనం నిర్మాణానికి యూనియన్ బ్యాంకు నిధులు సమకూర్చేందుకు ముందుకొచ్చినా స్థలం కేటాయింపుకు కౌన్సిల్లో తీర్మానం చేయనీయకుండా పేర్ని నాని అడ్డుకుంటున్నారన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సష్టించినా స్మారక భవనాన్ని నిర్మించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

IN THE COURT OF THE HON□BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM RENT CONTROLLER COURT AT VIJAYAWADA
O.S.No.2040/2021

Between:
Gadi Rama Rao □ Plaintiff
And
Maram Srinivasa Rao, S/o Late Ramu, R/D.No.9-67-44, Buradavari Street, Kothapeta,Vijayawada-1 □ Defendent

పై నెంబర్ గల దావాలో ప్రామిశరీనోటు తాలుకా సొమ్ము రీకవరి నిమిత్తం వాదిగారు ప్రతివాది అయిన మారం శ్రీనివాసరావు గారిపై శ్రీ కోర్టువారి ఎదుట దాఖాలు చేసినారు. సదరు ప్రతివాది అయిన మారం శ్రీనివాసరావు S/o లేటు రాము, డోర్ నెం.9-67-44, బూరాడవారి విధి, కొత్తపేట విజయవాడ-1 వారు శ్రీ కోర్టువారి దావాసమన్లు అందుకొనక జాప్యం చేయుచున్నారు. కావున ప్రతివాది హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు 09-12-2025వ తేదిన వాయిదా వేసియున్నారు. సదరు ప్రతివాది గారు 09-12-2025వ తేదిన ఉదయం 10:30 ని॥లకు స్వయముగాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలేను. అట్లు హాజరు కాని ఎడల శ్రీ కోర్టువారు వారి పక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్ వారి అనుమతి తో)

వాయిదా తేదీ : 09.12.2025 ఇట్లు

ఆర్.వి. రామకృష్ణ
జె.దిలీప్ కుమార్
శ్రీశరణ్.వి
అడ్వకేట్స్, విజయవాడ-2,
సెల్: 9440175960

IN THE COURT OF THE HON□BLE 2ND ADDITIONAL DISTRICT JUDGE- CUM - METROPOLITAN SESSIONS- JUDGE AT VIJAYAWADA
E.P.No. 28/2021

Between:
Pithana Varaha Narasimham
□ Petitioner/ DHR
Vs
Surredy Babu Vidyasagar
□ Respondent/ JDR
S/o S. Ramachandra Rao, D.No. 57-6-17/5, Old Post Office Road,
Near Gowtham Rainbow School,
Patamata, Vijayawada- 10

పై నెంబర్ సూట్ లో మీరు Respondent/ JDR అయిన మీకు (శ్రీ కోర్ట్ వారు మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్ట్ సమ్మన్స్ /నోటీసు లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తము ది. 28.11.2025 తేదీన వాయిదా వేసి యున్నారు. కావున మీరు ది. 28.11.2025 తేదీన ఉదయం 10.30 నిమిషములకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా హాజరుఅయ్యి ఆక్షేపణలు ఉన్నచో తెలుప కోవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

// శ్రీ కోర్ట్ వారి అనుమతి తో //

వాయిదా తేదీ : 28.11.2025 ఇట్లు

కె.మురళి కిషోర్, అడ్వకేట్
డోర్ నెం.29-23-19 డి
తాడేపల్లివారి స్ట్రీట్, సూర్యారావుపేట,
విజయవాడ - 520002 . సెల్: 9010560370

మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ కోర్టు
(జూనియర్ డివిజన్) విజయవాడ
ఓ.యస్.నెం.806/2025

బిట్వీన్ :
కనకదుర్గా అగ్నికుల క్షత్రియ ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, 3185 జూపూడి గ్రామము, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రెసిడెంట్ బొద్దు రామారావు
...ప్లయింటిఫ్

మరియు

కాకి నాగరాజు మరియు ఇతరులు

టు:
(1) కొంక రాజేష్, S/O సూరయ్య వయస్సు 45 సం॥, నివాసము : కొట్టమలపల్లి మూలపాడు, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
(2) పొనమాల శివయ్య, S/O రామారావు వయస్సు 45 సం॥,, నివాసము : కీలేశపురం ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా
(3) గేదెల కృష్ణ, S/O. చెన్నారావు, వయస్సు 40 సం॥,, నివాసము : కీలేశపురం, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా
(డిఫెండెంట్స్ 3 టు 5)
...డిఫెండెంట్స్ 3 టు 5

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు డిఫెండెంట్స్ 3టు 5 వారల నోటీసు నిమిత్తం వాయిదా ది. 12-01-2026వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు డిఫెండెంట్స్ 3 టు 5 వారలు పైన ఉదహరించిన శ్రీ కోర్టునందు సదరు పై తెల్పిన తేదీ నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు, అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల అనుసరించి)

విజయవాడ, **యస్. రమేష్‌కుమార్**
ది: 24/11/2025 **డి.సత్యనారాయణ**
అడ్వకేట్స్ ఫర్ ప్లయింటిఫ్
వి.టి.పి.యస్. రోడ్డు,
ఇబ్రహీంపట్నం విజయవాడ.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, **2002** ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు మెయిన్ బ్రాంచి, గుంటూరు ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది,** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదివేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 11-12-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 11-12-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ మట్టా చైతన్య, తండ్రి : టిబెట్, డి.నెం. 36-9-27, మట్టావారివీధి, నెహ్రూ నగర్, లబ్బీపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520010.

బకాయి మొత్తం : ది. 31-12-2024 నాటికి రూ. 23,71,612.88/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల డెబ్బై ఒక్క వేయి ఆరు వందల పన్నెండు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

విక్రయించాల్సిన స్థిరమైన సురక్షితమైన ఆస్తుల వివరాలు : శ్రీ మట్టా చైతన్య, తండ్రి : టిబెట్ గారి పేరిట ఎపి - 521185, ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ టౌన్, రైతుపేట, అదర్శనగర్, గోవర్ధన గార్డెన్స్, సమీప డిజిటల్ డి.నెం. 203 & డి.నెం. 3-18, ఆర్.ఎస్.నెం. 624/2ఎ, 624/2బి, 624/2డి, 624/2ఎఫ్ & 625/1బి కి చెందిన ప్లాట్ నెం. 8 తాలూకు 165 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి సెమీ ఫినిష్డ్ బిల్డింగ్. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4577/2021, తేది : 19-08-2021) **ఆస్తికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 9, **పడమర :** 40 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** పొట్లూరి లక్ష్మణరావు & ఇతరుల ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం. 7. గూగుల్ కోఆర్డినేట్స్ : 16.768140, 80.295920

రిజర్వు ధర : రూ. 27,45,585/- ధరావత్తు : రూ. 2,74,559/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 27,455/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 21-11-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ**

NTR Dist

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీ పగడాల వెంకట శివ నాగేశ్వరరావు, తండ్రి : లేటు వెంకటరత్నం, ఫ్లాట్ నెం. 13, కుంజ్‌బన్ హౌసింగ్ సొసైటీ, మోడల్ కాలనీ, హెచ్. కె. మందిర్, శివాజి నగర్, పూణె - 411016. **మరియు శ్రీ పగడాల వెంకట శివ నాగేశ్వరరావు,** తండ్రి : లేటు వెంకటరత్నం, ఫ్లాట్ నెం. 504, 5వ అంతస్తు, జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ -బి, డోర్ నెం.2-85, రామవరప్పాడు, విజయవాడ రూరల్- 521108 (ఋణగ్రహీత) **2) శ్రీమతి పగడాల కనకదుర్గ,** ఫ్లాట్ నెం. 13, కుంజ్‌బన్ హౌసింగ్ సొసైటీ, మోడల్ కాలనీ, హెచ్. కె. మందిర్, శివాజి నగర్, పూణె - 411016. **మరియు శ్రీమతి పగడాల కనకదుర్గ,** ఫ్లాట్ నెం. 504, 5వ అంతస్తు, జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ -బి, డోర్ నెం. 2-85, రామవరప్పాడు, విజయవాడ రూరల్ - 521108. (హామీదారులు).

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ పగడాల వెంకట శివ నాగేశ్వరరావు గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 21-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించ బడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు :
ఆస్తి నెం. 1 : షెడ్యూల్-ఎ : విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 126/14 వద్ద మొత్తం ఆస్తి 1573.87 చ॥గ॥లు అందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 20.17 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** అభినవ ఎన్‌క్లేవ్ కి చెందిన ఆస్తి, **దక్షిణం :** శివకోటి వెంకట రమణ గారి ఆస్తి కొంత వరకు, రోడ్డు కొంత వరకు, పెరుగు వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంత వరకు మరియు ఉత్తరం మరియు పడమర నుండి ట్రయాంగిల్ షేపు, **పడమర :** దావులూరు సుదర్శనరావు, ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** తుమ్మల రాంబాబు గారి ఆస్తి.
షెడ్యూల్-బి : పైన తెల్పిన షెడ్యూల్ -ఎ ఆస్తి నందు నిర్మించిన జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్ నందు బ్లాక్ -ఎ నందు ప్లింత్ ఏరియా 925.00 చ॥అ॥, కామన్ ఏరియాతో కలిపి మరియు బాల్కని ఏరియా మరియు పార్కింగ్ ఏరియా 22 చ॥అ॥లతో 5వ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 605కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని కామన్ హక్కులు, సౌలభ్యాలు అయిన వాటర్, డ్రైనేజి, పాసేజ్ మరియు మెట్లుతో సహా. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** లిఫ్ట్ మరియు ఖాళీ స్థలము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఖాళీ స్థలము.

తేది : 27-10-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి పగడాల కనకదుర్గ, ఫ్లాట్ నెం. 13, కుంజ్‌బన్ హౌసింగ్ సొసైటీ, మోడల్ కాలనీ, హెచ్. కె. మందిర్, శివాజి నగర్, పూణె - 411016. **మరియు శ్రీమతి పగడాల కనకదుర్గ,** ఫ్లాట్ నెం. 504, 5వ అంతస్తు, జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ -బి, డోర్ నెం. 2-85, రామవరప్పాడు, విజయవాడ రూరల్ - 521108. (ఋణగ్రహీత). **2) శ్రీ పగడాల వెంకట శివ నాగేశ్వరరావు,** తండ్రి : లేటు వెంకటరత్నం, ఫ్లాట్ నెం. 13, కుంజ్‌బన్ హౌసింగ్ సొసైటీ, మోడల్ కాలనీ, హెచ్. కె. మందిర్, శివాజి నగర్, పూణె - 411016. **మరియు శ్రీ పగడాల వెంకట శివ నాగేశ్వరరావు,** తండ్రి : లేటు వెంకటరత్నం, ఫ్లాట్ నెం. 504, 5వ అంతస్తు, జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ -బి, డోర్ నెం.2-85, రామవరప్పాడు, విజయవాడ రూరల్- 521108 (హామీదారులు)

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి పగడాల కనకదుర్గ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 22-11-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించ బడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు :
ఆస్తి నెం. 1 : షెడ్యూల్-ఎ : విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 126/14 వద్ద మొత్తం ఆస్తి 1573.87 చ॥గ॥లు అందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 20.17 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** అభినవ ఎన్‌క్లేవ్ కి చెందిన ఆస్తి, **దక్షిణం :** శివకోటి వెంకట రమణ గారి ఆస్తి కొంత వరకు, రోడ్డు కొంత వరకు, పెరుగు వెంకటేశ్వరరావు గారి ఆస్తి కొంత వరకు మరియు ఉత్తరం మరియు పడమర నుండి ట్రయాంగిల్ షేపు, **పడమర :** దావులూరు సుదర్శనరావు, ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** తుమ్మల రాంబాబు గారి ఆస్తి.
షెడ్యూల్-బి : పైన తెల్పిన షెడ్యూల్ -ఎ ఆస్తి నందు నిర్మించిన జె.పి. ట్విన్స్ అపార్ట్‌మెంట్స్ నందు బ్లాక్ -ఎ నందు ప్లింత్ ఏరియా 925.00 చ॥అ॥, కామన్ ఏరియాతో కలిపి మరియు బాల్కని ఏరియా మరియు పార్కింగ్ ఏరియా 22 చ॥అ॥లతో 5వ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 504కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని కామన్ హక్కులు, సౌలభ్యాలు అయిన వాటర్, డ్రైనేజి, పాసేజ్ మరియు మెట్లుతో సహా. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఖాళీ స్థలము.

తేది : 27-10-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ పగడాల సుబ్రహ్మణ్యం ఎక్సెల్ కమ్యూనికేషన్స్, ప్రొ॥ శ్రీ పగడాల **సుబ్రహ్మణ్యం,** డోర్ నెం. 2-67, పగడాల వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108 మరియు **2) శ్రీ పగడాల సుబ్రహ్మణ్యం,** డోర్ నెం. 2-67, పగడాల వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108 (హామీదారులు). **3) శ్రీమతి పగడాల రాధాదేవి,** కేరాఫ్ : శ్రీ పగడాల సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 2-67, పగడాల వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108 (హామీదారులు)

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ పగడాల సుబ్రహ్మణ్యం ఎక్సెల్ కమ్యూనికేషన్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 21-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించ బడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు :
ఆస్తి నెం. 1 : షెడ్యూల్-ఎ : విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 127/3, అసిస్ట్ నెం. 3356, డి.నెం. 4-108/8 వద్ద 272.22 చ॥గ॥లు పెద్ద విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భూమి 22.68 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** కల్లేపల్లి బాపిరాజు గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** పల్లెంపాటి లక్ష్మీ తాయారమ్మ మరియు ఇతరులకి చెందిన ఆస్తి.
షెడ్యూల్-బి : పైన తెలిపిన పెద్ద విస్తీర్ణంలోని షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన 'సాహితి రెసిడెన్సీ' నందు ప్లింత్ ఏరియా 600 చ॥అ॥లు (కామన్ ఏరియాతో కలిపి), 30 చ॥అ॥ల విస్తీర్ణంలో స్కూటర్ పార్కింగ్‌తో మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. టి.ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన కామన్ సౌకర్యాలు మరియు వాటర్, డ్రైనేజీ, మెట్లు మరియు పాజేస్ తదితరాలతో సహా. **హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. 1కి మధ్య జాయింట్ గోడ, **పడమర :** ఖాళీ స్థలము, **ఉత్తరం :** ఖాళీ స్థలము.

తేది : 27-10-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : సమగ్ర శిక్షా ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ, ఎంటిఎస్ అమలు వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్-జేఏసీ ఆద్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ జాన్ మోడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ జీతాలతో, సరైన హెచ్.ఆర్ విధానం లేకుండా అనేక మంది ఉద్యోగులు కష్టాల్లో ఉన్నారన్నారు. ప్రధానంగా గతంలో ఉద్యోగులు నిర్వహించిన సమ్మె కాలంలో గత ప్రభుత్వం తో కుదుర్చుకున్న సమ్మె ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్.ఆర్ పాలసీ అమలు, మినిమం అఫ్ టైం స్కేల్ అమలు చేసి జీతాల పెంపు మరియు సమయానికి చెల్లింపులు, ఎన్నేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంపు, ఈ పి ఎఫ్, గ్రాచ్యుటీ-పెన్షన్ ప్రయోజనాలు అమలు, ఆరోగ్య బీమా, మెడికల్ సదుపాయాలు కల్పించాలన్నారు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా సమగ్ర శిక్ష సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎల్ రాజేష్ బాబు, కోశాధికారి ఎం. ప్రశాంతి,నాగార్జున, దుర్గ భవాని, రామకృష్ణ, నందకిషోర్, మాధవరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల వెంకట్రావుకు సతీవియోగం

నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్త మాజేరు పాలకేంద్రం అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల వెంకట్రావు (తాతయ్య) సతీమణి ఝాన్సీ (75) ఆదివారం గుండె పోటుతో కన్నుమూశారు. ఆమెకు భర్త, నలుగురు కుమార్తెలు ఉన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్, మండల టిడిపి అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, కూటమి నాయకులు బొర్రా అగ్గి రాముడు, ఏపీ చంద్రశేఖర రావు, కమిలి పెదబాబు, విమల, కష్ణ, తుమ్మలగుంట గోపాలకృష్ణ, మోహన్రావు, ఏనుగు రత్తయ్య, టిఎన్‌యు రాష్ట్ర నేత కైతపల్లి దాస్ తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఝాన్సీ రాణి మృతి పట్ల సిపిఎం మండల అధ్యక్షులు యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఎస్‌పిని కలిసిన ఎస్‌ఐలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నూతన ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన వారు జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడును సోమవారం ఎస్పీ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మోపిదేవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. గౌతమ్ కుమార్, చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె వై దాస్, కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. శిరీష బాధ్యతలు స్వీకరించి కలిశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, నేర నియంత్రణకు కృషి చేయాలన్నారు.

CHANGE OF NAME

Kota Nagaraju, S/o Late K. VenkateswaraRao residing at D.No.19-7-1A, Near Gate KamsaliPeta,Ganadhi Nagaram,Vijayawada Urban, NTR District, A.P.-520003 I, have changed my son name Kota Dinesh (OLD NAME) to Kota Paul (NEW NAME) same as intimated the Genaral Public.

CHANGE OF NAME

Kota Nagaraju, S/o Late K. VenkateswaraRao residing at D.No.19-7-1A, Near Gate KamsaliPeta,Ganadhi Nagaram,Vijayawada Urban, NTR District, A.P.-520003, I,have changed my Son name Kota Karthik (OLD NAME) to Kota Kalli (NEW NAME) same as intimated the Genaral Public.

CHANGE OF NAME

I, Duggupati Sandhya Madhuri (Old Name), W/o Daggupati Radha Krishna Rao, residing at D.No. 25/357, Raja Rammohan Roy Street, Buttaipeta, Machilipatnam, Krishna District, Andhra Pradesh-521001, hereby declare that I have changed my name from Duggupati Sandhya Madhuri (Old Name) to **Daggupati Sandhya Madhuri** (New Name). Henceforth, I shall be known as **Daggupati Sandhya Madhuri** for all purposes.

కోర్టు ప్రకటన

In the Court of the Motaor Accident Claims Tribunal Cum IInd Addl District judge at Vijayawada

M.V.O.P No: 137/2017

Between:-

Kokkiligadda Prameela Rani and 4 others ....Petitioners

And

M.Kanatha Rao and two others ....Respondents

To,

R3: Katta Durgarao S/o Rangarao, 27 years, R/o Dr.No.75-14-164 &170 Bhavanipuram, Vijayawada ....3rd Respondent

పై నెంబరు యం.వి.ఒ.పి లో పిటీషనర్స్ తాలుకు రోడ్డు ప్రమాదంలోచనిపోయిన కె.సుభాష్ చంద్రబోసు కు నష్టపరిహారం కోరుతూ పై పీటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.08-12-2025 ఉదయం గం॥10.30ని॥ వాయిదా అయి ఉన్నది. కావున మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణల తెలుపుకోనవలెను. లేని యడల పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది 08-12-2025

ఇట్లు:-నరహరిశెట్టి నరసింహారావు

న్యాయవాది, రంగన్నవీధి, విజయవాడ-1

CHANGE OF NAME

I, **PASUPULETI UMA DEVI** W/o. **PASUPULETI NARESH** resident of Door No: 2-20, Chevuturu Village, G.Konduru Mandal, N.T.R District, 521229. I have changed my name from **PASUPULETI UMA** (Old Name) to **PASUPULETI UMA DEVI** (New Name). Hence after all my documents and correspondence will continue with my new name **PASUPULETI UMA DEVI** (New Name).

కోర్టు ప్రకటన

మహారాజశ్రీవిజయవాడ 4వఅదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్డులో

ఐ.ఎ నెం : 230/2023

ఇన్ ఓ.యస్ నెం: 961/2023

బిట్వీన్:-

మద్దాల లక్ష్మీ....................పిటీషనర్/వాది

మరియు

దుంప విజయ పార్వతి మరియు 3 ఇతరులు...

.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,

దుంప విజయ పార్వతి, భర్త లేటు పుష్కరరావు, నివాసం: డోర్ నెం: 9-20-39, పోతిన మల్లయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-1

..............1వ రెస్పాండెంట్ /1వ ప్రతివాది

పై నెంబరు ఐ.ఎ పిటీషన్ నందు 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.27-11-2025నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, లేక మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తవుకు గల అభ్యంతరవులు తెలియజేయగలరు. లేనిచో సదరు పిటీషన్ ను మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానం చేయుదురు అని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

శ్రీ కోర్డువారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు :- బోను జయమ్మ న్యాయవాది,

డోర్ నెం. 9-42-105,

త్రేలపోలు రాజా హైస్కూలు ఎదుట,కొత్తపేట,

విజయవాడ-520001, ఆంధ్రప్రదేశ్

సెల్‌ఫోన్: 98663 75523

Vijayawada,

Dt.12-11-2025.

కోర్టు ప్రకటన

మహారాజశ్రీవిజయవాడ 4వఅదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్డులో

ఓ.యస్ నెం: 961/2023

బిట్వీన్:-

మద్దాల లక్ష్మీ. .... వాది

మరియు

దుంప విజయ పార్వతి మరియు 3 ఇతరులు...

.... ప్రతివాదులు

టు,

దుంప విజయ పార్వతి, భర్త లేటు పుష్కరరావు, నివాసం: డోర్ నెం: 9-20-39, పోతిన మల్లయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-1 ....1వ ప్రతివాది

పై నెంబరు దావా నందు 1వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.27-11-2025నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, లేక మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తవుకు గల అభ్యంతరవులు తెలియజేయగలరు. లేనిచో సదరు దావా ను మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానం చేయుదురు అని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

శ్రీ కోర్డువారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు :- బోను జయమ్మ న్యాయవాది,

డోర్ నెం. 9-42-105,

త్రేలపోలు రాజా హైస్కూలు ఎదుట,కొత్తపేట,

విజయవాడ-520001, ఆంధ్రప్రదేశ్

సెల్‌ఫోన్: 98663 75523

Vijayawada,

Dt.12-11-2025.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి పగడాల రాధాదేవి, భర్త : శ్రీ పగడాల సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 2-67, బెల్లం వారి వీధి, ఆటోనగర్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ - 521108 (ఋణగ్రహీత). **2) శ్రీ పగడాల సుబ్రహ్మణ్యం,** తండ్రి : పి. వెంకటరత్నం, డోర్ నెం. 2-67, బెల్లం వారి వీధి, ఆటోనగర్ రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ - 521108 (హామీదారులు)

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ పగడాల రాధాదేవి గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 12-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించ బడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

స్థిరాస్తి వివరములు

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు :

ఆస్తి నెం. 1 : శ్రీమతి పి. రాధాదేవి గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట, పండరీపురం, 7వ క్రాస్ రోడ్డు, ధనేకుల కళ్యాణ మండపం ఎదురుగా, ఆర్.ఎస్.నెం. 233/2, ఎల్.పి. నెం. 81/80, మున్సిపల్ వార్డు నెం. 32ఎ, డోర్ నెం. 74-3/1-2 వద్ద ప్లాట్ నెం. 27కి చెందిన మొత్తం స్థలము 300 చ॥గ॥ల ఆస్తిలో అవిభక్త వాటా 37.50 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'పూజిత అవెన్యూ అపార్ట్‌మెంట్స్' నందు ఏరియా 1200 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 90 చ॥అ॥లతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్. **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** కాలువకట్ట రోడ్డు, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** ఇతరుల ఆస్తి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** మెట్లు, కామన్ కారిడార్, **ఉత్తరం :** ఖాళీ స్థలము.

తేది : **27-10-2025**
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లారీని ఢీకొన్న పెళ్లి బృందం బస్సు

- పలువురికి గాయాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : మండలంలోని చిన్న ఆవుటపల్లి మిశ్రా హోటల్ వద్ద ఆదివారం అర్ధరాత్రి లారీ, బస్సు, కారు ఢీకొన్న ఘటనలో బస్సు డ్రైవర్, పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లాకు చెందిన ఒక పెళ్లి బృందం శ్రీకాకుళంలో పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లిలోని మిశ్రా హోటల్ సమీపంలో ఓ లారీ హనుమాన్ జంక్షన్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతూ అదే ప్రదేశంలో యూ-టర్న్ తీసుకుంటుంగా లారీని బస్సు ఢీకొంది. అదే సమయంలో వెనుక నుండి వస్తున్న టాటా సఫారీ కారు బస్సు వెనుక భాగాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను, బస్సు డ్రైవర్‌ను పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ కాలు విరిగింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదం గురించి తెలుసుకున్న ఆత్కూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, క్రేన్ సహాయంతో రోడ్డు మీద ప్రమాద స్థలంలో ఉన్న బస్సు, కారును తొలగించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆత్కూరు ఎస్సై తెలిపారు. అయితే గన్నవరం ప్రాంతంలో వరస ప్రమాదాలతో ప్రయాణికులు ఆందోళన కు గురౌతున్నారు.

గన్నవరంలో ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో నిరంతరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గన్నవరం పంచాయతీ కార్యదర్శి ఏస్. చెన్నకేశవరావు నేతృత్వంలోని పంచాయతీ సిబ్బంది ప్రధాన జాతీయ రహదారి వెంబడి ఉన్న ఆక్రమణలను సోమవారం తొలగించారు. అలాగే దావాజిగూడెం రోడ్డు, కేసరపల్లి ఆంజనేయ స్వామి గుడి దగ్గరనుండి ఏలూరు కాలువ వంతెన వరకు కూడా ఆక్రమణలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం : సిఐ

ప్రజాశక్తి-అవనిగడ్డ : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవనిగడ్డ సీఐ జి. యువ కుమార్ హితవు పలికారు. ఈగల టీం ఆధ్వర్యంలో అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశా లలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈగల్ టీం కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో సిఐ యువ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నట్టు వార్తలు వస్తున్నందున, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండకపోతే చదువుతోపాటు జీవితాలు కూడా ధ్వంసం అవుతాయని ధ్వంసం అవుతాయని హెచ్చరించారు. ఈ చుట్టుపక్కల ఎవరైనా అటువంటి మత్తు పదార్థాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే 1902 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంతో పని చేస్తున్నందున అందుకు అందరూ సహకరించాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వీరకుమార్, కొల్లిపర రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి లక్ష్మీశ కృషి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా ఏడాది పూర్తి

ప్రజాశక్తి-విజయవాడ, అర్బన్: రాష్ట్రంలో కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి తనదైన పనితీరుతో గుర్తింపు సాధించారు డా. జి.లక్ష్మీశ. జిల్లాలో సేవారంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలున్న నేపథ్యంలో జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా టూరిజం ప్యాకేజీల వివరాలతో త్వరలో ఆంధ్రా ట్యాక్సీ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, హిస్టారికల్ పర్యాటకానికి కూడా మంచి అవకాశాలున్నాయి. కొంత మంది యువతీయువకులను గుర్తించి గైడ్లుగా శిక్షణ కూడా ఇచ్చారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, మరుగుదొడ్లు, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. పర్యాటకులకు ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఏకీకత వేదికగా సేవలందించనుంది. కొత్త ఏడాదికి కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుంది. యోగాంధ్రలోనూ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సారథ్యంలో రెండు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించి యోగాంధ్ర స్ఫూర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు చేస్తున్న కృషిలో భాగంగా 18.5 శాతం ఆర్థిక వద్ధికి కృషిచేస్తున్నారు. తలసరి ఆదాయంతో పాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ప్రగతికి సమగ్ర కార్యాచరణతో పనిచేస్తున్నారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 563 కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) అభివద్ధికి కృషిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు రానుంది. ఇప్పటికే విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులకు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపనలు జరిగాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి వీటి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చొరవ చూపుతున్నారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు గ్రామం యూనిట్‌గా లక్ష్యాలను నిర్దేశించి.. 25 శాతం ఉన్న హరిత విస్తీర్ణాన్ని దశల వారీగా 33 శాతానికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారు. ఎ.కొండూరు ప్రజల చిరకాల వాంఛ అయిన పూర్తిస్థాయిలో కృష్ణాజలాలను కొత్త సంవత్సరంలో పంపిణీకి పూర్తి సన్నద్ధంగా ఉన్నారు. కిడ్నీ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ఈ జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టు ఎంతో సహకరించనుంది. యువతరం కొత్త ఆలోచనలను పరిశ్రమల స్థాపన దిశగా నడిపించేందుకు రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) చేయూతనందిస్తోంది. ఇంక్యుబేషన్, ఆర్థిక మద్దతు, శిక్షణ, మార్కెటింగ్ ఇలా వివిధ అంశాల్లో ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ హబ్ స్పోక్ ఇందుకు సహాయసహకారాలు అందిస్తోంది. ఈ స్పోక్ కార్యకలాపాలపై కలెక్టర్ లక్ష్మీశ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యత : వసంత

ప్రజాశక్తి-మైలవరం: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ సూపర్ కప్ సెకండ్ ఎడిషన్ ఫస్ట్ లెటర్ టోర్నమెంట్ ఫుట్బాల్ లీగ్ పోటీలను కేడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురామ్‌తో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఫుట్బాల్లో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి అనిమిరెడ్డి, జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వై శేషగిరిరావు, చైర్మన్ పి చక్రవర్తి, శ్రీనివాస్ రెడ్డి, లక్కిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అరుణ్ ఐస్‌క్రీమ్ ప్రస్తుత సీజన్‌లో ఐస్‌క్రీమ్ డోనట్స్ ప్రారంభించినట్లు సంస్థ హెడ్ ఎల్.కిషోర్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సీజన్‌లో కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్ మరియు పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులను అందిస్తుందన్నారు. వీటితో పాటు కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్‌ను పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ తాజా ఆవిష్కరణ ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోందని తెలిపారు.

శ్మశానవాటికలో సౌకర్యాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: కృష్ణలంకలోని హిందూస్మశాన వాటికలో మెరుగైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధిలోకి తీసుకురావాలని టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) విఎంసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం విజయవాడ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ (జనరల్) చంద్రశేఖరరావును కలిసి సమస్యను వివరించారు.

డ్రగ్స్ అనర్థాలపై చిత్రలేఖన పోటీలు

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో మాచవరంలోని తిమిరి మల్లికార్జునరావు చంద్రమతి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'డ్రగ్స్ – ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై చిత్రలేఖన పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ నజ్మా మాట్లాడుతూ గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెర్రస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవజీవన్ బాల భవన్ ఆణ్వర్యంలో పూర్ణానందపేటలోని కౌతా సుబ్బారావు నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'మద్యపానం – ధూమపానం ఆరోగ్యానికి హానికరం' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జాకబ్ రాజు, జిల్లా పరిషత్ బాలల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పాల్గొన్నారు.

డప్పు కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రభుత్వం డప్పు కళాకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో డప్పు కళాకారుల సంఘం రెండో మహాసభ జరిగింది. ప్రతి కళాకారుడికి రెండు ఎకరాల భూమి కేటాయించాలని, పింఛన్ సౌకర్యానికి ఆన్లైన్ ద్వారా అర్జీలు వెంటనే స్వీకరించాలని, 50 నుండి 45కు వయసు తగ్గించాలని, వయసుతో సంబంధం లేకుండా కళాకారుడికి అవసరమైన వివిధ సౌకర్యాలు కల్పించాలని, బస్సు ప్రయాణానికి 40 శాతం రాయితీ కల్పించాలని, ఉచిత ప్రమాద, ఆరోగ్య బీమా ఏర్పాటు చేయాలని సభలో తీర్మానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా కోండ్రు నాగేశ్వరరావు, కార్యదర్శి నల్లగట్ల ప్రకాష్‌రావు, వైస్ ప్రెసిడెంట్లు దారెల్లి అచ్చారావు, దారెల్లి వెంకటేశ్వరరావు, నల్లగట్ల యోహాన్, ట్రెజరర్ నల్లగట్ల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి కోలా శ్రీనుతో పాటు 15 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎం వెంకటరెడ్డి, నాళ్ల చిన్న సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్‌కు సత్కారం

ప్రజాశక్తి-తిరువూరు: విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మల్లెతీగ సాంస్కృతిక సాహిత్య మాసపత్రిక ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో జరిగిన జాతీయ సాహితీ సభలో తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ అపూర్వ ప్రతిభను కనబర్చారు. రైతు జీవితం గురించి రఘునందన్ పఠించిన కవిత సభికులను ముఖ్యంగా కలెక్టర్ లక్ష్మీశాను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ రఘునందన్‌కు శాలువా కప్పి జ్ఞాపికను, సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సన్మానించారు.

రోడ్లపై విన్యాసాలు చేస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-నందిగామ: పోలీసులతో పాటు మూడో నేత్రం డ్రోన్ కెమెరా పనిచేస్తుందని నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు. రైతుపేటలో నందిగామ సీఐ నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ శ్రీనివాసు పోలీస్ సిబ్బందితో డోన్ వినియోగాన్ని అందుబాటులోకి తెచ్చారు. నరేష్ మాట్లాడుతూ యువకులు అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేస్తే, ఒకే బండి పై ముగ్గురు ఉన్నా సరే వారిని డ్రోన్ కెమెరా ద్వారా ట్రేస్ అవుట్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళల రద్దీకనుగుణంగా సర్వీసులు పెంచాలి

డిఎంకు ఐద్వా వినతి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచి స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.సరోజ కోరారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి యం.వై దానంకు ఐద్వా నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ప్రయాణికుల సంఖ్య పెరిగినా బస్సుల సంఖ్యను ప్రభుత్వం పెంచలేదని అన్నారు. పెరుగుతున్న రద్దీ కారణంగా సరైన నియంత్రణ లేక బస్సుల్లో డ్రైవర్, కండెక్టర్లకు, ప్రయాణికుల మధ్య గొడవులు అవుతున్నాయని తెలిపారు. ఉచిత బస్సు పథకాన్ని చిత్తశుద్ధితో ప్రభుత్వం, ఆర్టీసి యాజమాన్యం అమలు చేయాలని కోరారు. బస్సుల సంఖ్యతో పాటు స్టాఫ్‌ను పెంచడం, నిధులు మరిన్ని కేటాయింపులు చేయడం, పర్యవేక్షణ పెంచడం, బస్‌స్టాఫ్‌లు, బస్ డిపోల సంఖ్యను పెంచాలని కోరారు. పలు చోట్ల రిక్వెస్ట్ స్టాపుల్లో సైతం బస్సులను ఆపడం లేదని అన్నారు. దీనిపై డిఎం స్పందిస్తూ కంండ్రికలో రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేస్తామని, అలాగే అవసరమైన మిగిలిన రూట్లలో బస్సులను ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామని పేర్కొన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించకుండా డ్రైవర్లు, కండక్టర్లకు కౌన్సిలింగ్ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీరాణి, వాంబే కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.రత్నతకుమారి, ఎస్‌కె రషీద పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ పూర్వ వైభవానికి కృషి : చక్రవర్తి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: ఎస్‌జీఎస్ కళాశాల పూర్వ వైభవానికి కృషి చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటిఐ ప్రారంభించబోతున్నామని గెంటేల శకుంతలమ్మ కళాశాల పాలకవర్గ కార్యదర్శి గెంటేల చక్రవర్తి వెల్లడించారు. సోమవారం కళాశాల ఆవరణలో పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన విలకరులతో మాట్లాడారు. ఇంటర్, డిగ్రీ కోర్సులకు నేటి విద్యార్థులు ఆసక్తిగా లేకపోవడం, ప్రైవేట్ కళాశాలల పోటీతో అనివార్య పరిస్థితుల్లో ఇంటర్, డిగ్రీ తరగతులు నిలిచిపోయాయని తెలిపారు. కళాశాలకు తిరిగి వైభవం కల్పించేందుకు రెండు సంవత్సరాలుగా అనేక ప్రయత్నాలు చేశామని, కళాశాలను తిరిగి ఎయిడెడ్‌గా కొనసాగించేందుకు ప్రభుత్వాన్ని కోరినా ఎటువంటి స్పందనా రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐటిఐ క్లాసులు ప్రారంభిస్తామని చెప్పారు. కళాశాలలో న్యాయ విద్యా కోర్సులను, బీఫార్మసీ కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ వాసుదేవ రావు, సంయుక్త కార్యదర్శి గెంటేల నారాయణరావు, వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శేషానందం పాల్గొన్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బీసీ సెల్ మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు కుంచం జయరాజు, ఎన్టీఆర్ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు పచ్చిగోళ్ళ పండు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెం, ఆర్టీసీ కాలనీ, కాకానినగర్, డాంగేనగర్ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు నిబంధనలు సడలించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కృష్ణాజిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తోట్లవల్లూరు, కంకిపాడు మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శివనాగేంద్ర, జిల్లా నాయకులు వై.నరసింహారావు, శంకర్, బుల్లియ్య తదితరులు పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు వ్యక్తపరిచిన పలు సమస్యలపై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శివనాగేంద్ర మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను కారణంగా పంటల దిగుబడి ఎకరానికి సుమారు 10 నుండి 15 బస్తాలు తగ్గిందన్నారు. అలాగే చేతికొచ్చిన పంటలో కూడా ధాన్యంలో తేమ శాతం, తప్పతాలు పెరిగాయన్నారు. దీనితో రైతులు మద్దతు ధర లేక బస్తా ధాన్యం రూ.1500లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న నిబంధనలు సడలించాలని, ధాన్యం బస్తాను ప్రభుత్వం ప్రకటించినట్లుగా రూ.1792లకు కొనాలని డిమాండ్ చేశారు. రైతులకు ధాన్యం ఆరబెట్టు కొనేందుకు ఉచితంగా టార్‌బాల్‌లు ఇవ్వాలన్నారు. ధాన్యం రవాణా చేసేందుకు ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద మూడు ట్రాక్టర్‌లు, లారీ అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యానికి ధర నిర్ణయించకుండా మిల్లర్ల ఇష్టానికి

వదిలేయడం వల్ల రైతు ధర విషయంలో నష్టపోతున్నారన్నారు. అందువల్ల కొనుగోలు కేంద్రాల్లోనే ధర నిర్ణయించి మిల్లర్ల పాత్ర లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో రైతులు ఎం.ప్రసాద్, శేషు,కె.వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

యలవర్తిని సత్కరిస్తున్న దృశ్యం

యలవర్తి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం రాజేంద్రనగర్‌లోని యలవర్తి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వం రావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను యలవర్తి శ్రీనివాసరావు కట్ చేసి నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధి కోసం 18 ఏళ్ల కుర్రాడిలా యలవర్తి నిత్యం కష్టపడతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయ కులు, కార్యకర్తలు, పలు స్వచ్ఛంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఓ పనులు చేయని వారిని విధుల నుండి తొలగిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బిఎల్‌ఓ పనులు చేయక పోతే విధుల నుండి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ అంగన్వాడీ కార్యకర్తలను హెచ్చరించారు. తమకు అదనంగా వేసిన బిఎల్‌ఓ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ పెనమలూరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని బి ఎల్ ఓ విధినిర్వహణ వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అంగన్వాడీలలోనే ఎంతో పని ఒత్తిడి ఉందని, ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక యాప్‌లు ప్రవేశ పెట్టిందని ప్రతి పని యాప్‌లో అప్ లోడ్ చేయాల్సి వస్తుందని దీనికి తోడు బిఎల్‌ఓలుగా అదనపు డ్యూటీలు కేటాయించడం వల్ల తమపై తీవ్ర పని భారం పడుతుందని తెలిపారు. పైగా

అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఉన్న ఒక ఫోన్‌లో అంగన్వాడీ విధులు నిర్వహించాలా, బిఎల్‌ఓ విధులు నిర్వహించాలా చెప్పాలన్నారు. ఈ విషయంపై స్పందించిన కలక్టర్ తప్పనిసరి పరిస్థితుల్లోనే బిఎల్‌ఓ డ్యూటీలు వేశామని, డ్యూటీలు కేటాయించిన తర్వాత చేయాల్సిందేనని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులని స్పష్టం చేశారు. బిఎల్‌ఓ డ్యూటీలు చేయక పోతే విధులు నుండి తొలగిస్తానని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, సంఘ సభ్యులు లక్ష్మి ప్రసన్న, జయలక్ష్మి, రాజా కుమారి, విజయలక్ష్మి, నీలిమ, మేహరున్నిసా, తదితరులు ఉన్నారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సోమవారం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు గొంతు. సుకుమార్, లాజరస్, జీవన ప్రసాద్, మోహన్ రావు, ఆండ్రియా, స్టీవెన్సన్, రవి ఫాల్, విలియం కేరి, పరశురామయ్య లు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటకష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండల అభిమానులు ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టి బాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

250 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో సోమవారం ఎముకుల బలహీనతను గుర్తించే బోన్ మినరల్స్ డెన్సిటీ (బిఎండి) పరీక్షలను 250 మందికి ఉచితంగా చేశారు. ఫోర్స్ కంపెనీ ఆధ్వర్యంలో సి ఆర్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన లభించింది. 50 సంవత్సరాలు దాటిన వారిలో వచ్చే ఆస్టియోపోరోసిస్ ను నిర్ధారించేందుకు బిఎండి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఖరీదుతో కూడుకున్న పరీక్షలను డాక్టర్ తమ్మన సాయి మణికంఠ ఉచితంగా చేసి ఉచితంగా మందులు అందించడంతోపాటు, ఆహార నియమాలను తెలియజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు పరుచూరి శ్రీనివాసరావు, అడ్డాడ ప్రసాద్ బాబులు శిబిరాన్ని పర్య వేక్షించారు.

రేపు అడుసుమిల్లి జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులో విద్యా వ్యాప్తికి ఆధ్యుడైన ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు అడుసుమిల్లి అశ్వర్ధనారాయణమూర్తి జయంతి వేడుకలు స్థానిక పాలిటెక్నిక్ కాలేజీలో బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సోమవారం ఏఏఎన్ ప్రైవేట్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వల్లూరుపల్లి రామకష్ణ విలేక రులకు తెలిపారు. తొలుత అశ్వర్ధనారా యాణమూర్తితో పాటు దివంగత వల్లూరుపల్లి వెంకటరామ శేషాద్రిరావు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించనున్నారని ఆయన చెప్పారు. వృద్ధులకు వస్త్రాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలను కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించనున్నామని పేర్కొన్నారు.

గొరుముచ్చుకు బ్రౌన్ పురస్కారం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఆంజనేయపేటలోని సిపిఎం కార్యాలయంలో తెలుగు భాషాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన సిపి బ్రౌన్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లింగం చిట్టిబాబు విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ కొడాలి సోమసుందర్రావులు బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన పద్యాలను ఆంగ్లంలోకి తర్జుమా చేసి తెలుగువారి భాషా సంపదను మానవతా విలువలను సామాజిక సంఘటనలను బ్రిటిష్ వారికి తెలియజేసిన మహావ్యక్తి బ్రౌన్ అని అన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డకు చెందిన ప్రముఖ కవి రచయిత గొరుముచ్చు సూర్య నారాయణకు సిపి బ్రౌన్ సాహితీ స్ఫూర్తి పురస్కారం 2025ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కావూరి శ్రీధర్, ఆర్‌సిపి రెడ్డి, లీలాప్రసాద్, పి.అనిల్, షేక్ పరీద్‌బాషా, పాలపర్తి కిషోర్, వసుధ బసవేశ్వరరావు, తెలుగుభాష వికాససమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, రైతు సేవా కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని రొయ్యూరు గ్రామంలో సోమవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అంగన్వాడి, రైతు సేవా కేంద్రాలను ప్రారంభించారు. పి4 పథకం ద్వారా గ్రామానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకులు ఉప్పులూరి గోపాలకృష్ణ అంగన్వాడి నిర్మాణానికి రూ. 1,05000 ఆర్థిక సాయం అందించారు. శాసనసభ్యులు కుమార్ రాజా ఉప్పులూరి గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

విజేతలతో ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ

చెకుముకి పోటీల్లో 'స్రవంతి స్కూల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఈ నెల 23 ఆదివారం మచిలీపట్నం రామకృష్ణ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో గన్నవరం స్రవంతి హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటుతూ ప్రథమ, తతీయ స్థానాలు సాధించి విజయం సొంతం చేసుకున్నారు. వై. యశ్వంత్ పవన్ (10వ తరగతి) సిహెచ్. రిత్విక్ (9వ తరగతి) బి. దినేష్ (8వ తరగతి) విద్యార్థులు ప్రథమ స్థానం సాదించ గా, బి. తన్మయి (10వ తరగతి) ఆర్. శ్రవణ్ (9వ తరగతి) వి. వాసంతి (8వ తరగతి) విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల బందం డిసెంబర్ 21, 22, 23 తేదీలలో కాకినాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ తెలిపారు. ఈసందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

మాంటిస్సోరి విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల నూజివీడులో నిర్వహించిన 69వ ఎసిజి ఎఫ్ రాష్ట్రస్థాయి అండ ర్-17 బాస్కె ట్‌బాల్ పోటీలలో మాంటిస్సోరి విద్యార్థి గూడేవల్లి రాకేష్ వీరమాధవ్ కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిం చి బంగారు పతకాన్ని సాధించినట్లు ప్రధానో పాధ్యాయురాలు జి.పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పతకం సాధించిన విద్యార్థినిని డి.రాజ్యలక్ష్మీ, శ్రీనివాసరావు, ఎం.సత్య అన్వేష్ అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

విఓఎలకు కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : విశాఖపట్నంలో జరిగే అఖిల భారత సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి పి ధనశ్రీ కోరారు. సోమవారం గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో చల్లపల్లి వివోఎల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ధనశ్రీ మాట్లాడుతూ వివోఎలకు కనీస వేతనం, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీసీలకు ప్రమోషన్లు ఇవ్వాలని, సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. పిఓఎల్ డిమాండ్స్ సాధన కోసం రాబోయే కాలంలో పోరాటాల్లో ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. రావి హేమలత అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండలంలోని వివోలు పాల్గొన్నారు. అనంతరం ఎనిమిది మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కమిటీకి గౌరవ అధ్యక్షులుగా చల్లపల్లి సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరేముల్లాను ఎన్నుకొన్నారు.

స్టేడియాల అభివృద్ధిపై ఎంపి సమీక్ష

మాట్లాడుతున్న ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధి, పునరుద్ధరణ పనులపై సోమవారం స్టేడియంలోని శాప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ ఎమ్‌డి భరణితో పాటు శాప్ , డైరెక్టర్లు, అధికారులు, ఆర్కిటెక్చర్లు పాల్గొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియం, బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, విద్యాధరపురం మున్సిపల్ క్రీడా ప్రాంగణాలను పూర్తిగా పరిశీలించినట్లు ఆర్కిటెక్చర్లు తెలిపారు. అలాగే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం పునరుద్ధరణకు సంబంధించిన నమూనా చిత్రాలను ప్రదర్శించి వివరాలు తెలియజేశారు. ఇందిరాగాంధీ స్టేడియానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునిక సదుపాయాల ఏర్పాటు, క్రీడాకారులకు అవసరమైన వసతుల విస్తరణ, స్థానిక క్రీడా కార్యకలాపాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో నగరంలోని స్టేడియాలను అభివద్ధి చేసేందుకు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్టేడియాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదికలు త్వరితగతిన సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసర్ రమావత్‌నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మునిశేఖర్, డిఎస్‌డివో కాకర్ల కోటేశ్వరరావు, ఆర్కిటెక్చర్లు పాల్గొన్నారు.

విద్యాసంస్థలు సాంకేతికంగా ఎదగాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: కాలంతో పోటీ పడుతూ మారుతున్న ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి విద్యాసంస్థలు సాంకేతికపరంగా మరింతగా ఎదగాల్సిన అవసరం ఉందని యోగి వేమన విశ్వవిద్యాలయం కంప్యూటర్ విభాగం ప్రొఫెసర్ సి.నాగరాజు అన్నారు. కెబిఎన్ కళాశాల ఐక్యుఎసిబీ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాల సంయుక్త నిర్వహణలో 'ఎఐ టూల్స్ ఫర్ ఎకడమిక్ ఎక్సలెన్స్' అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం జరిగింది. నాగరాజు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు బోధన, అభ్యాసం, పరిశోధన, సంస్థాగత నాణ్యతలను ఎలా మెరుగుపరుస్తుందో ఉదాహరణలతో వివరించారు. ఇంటెలిజెంట్ ట్యూటరింగ్ సిస్టమ్స్, ఆటోమేటెడ్ అసెస్మెంట్ ప్లాట్‌ఫార్మ్‌లను తరగతి బోధనలో అన్వయించుకోవాలని సూచించారు. ఎఐ ఆధారిత ప్లాట్ ఫామ్‌లు, సాధనాలను అధ్యాపకులు తమ పనితీరుతో పాటు పరిశోధన నాణ్యతను పెంచుకునేందుకు ఎలా వినియోగించుకోవాలతో వివరించారు. డేటా ప్రైవసీ, ఆల్గరిథమిక్ పాక్షికత, పారదర్శకత, సంస్థ విలువలకు అనుగుణంగా సాధనాల ఎంపిక వంటి అంశాలపై ప్రత్యేక వివరణ ఇచ్చారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ షమీమ్, కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండలంలోని శ్రీరాంపురంలో రూ.32 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సొసైటీ భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం సోమవారం శంకుస్థాపన చేశారు. 26 మంది రైతులకు రూ.2.16 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ భవన స్థలదాతలు నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచి అట్లూరి శ్రీనివాసరావులను, పీఏసిఎస్ స్థలదాతలు వెంకట కృష్ణారావు, చంద్రశేఖర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పైడిమర్ల కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఒకటో వార్డులో ఉన్న మున్సిపల్ స్థలంలో కోహన్స్ ఆధ్వర్యంలో నూతనంగా పార్కు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనుల ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ స్థలంలో అన్ని వసతులతో కూడిన అత్యాధునిక పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు చక్కటి వినోద కేంద్రం, వ్యాయామ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. కోహాన్స్ సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణారావు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-తిరువూరు: అనారోగ్యంతో మృతిచెందిన చౌక ధరల డిపో డీలర్ స్థానంలో ఆయన భార్యకు డిపోను కేటాయిస్తూ ఆర్డీఓ కె.మాధురి కారుణ్య నియామక పత్రం అందజేశారు. ఎ.కొండూ రు తండా రేషన్ డీలర్‌గా పని చేస్తున్న రామిశెట్టి చంద్రమౌళి మే నెలలో అనారోగ్యంతో మరణించారు. దీంతో ఆయన భార్య మాధవికి కారుణ్య నియామకం కింద డీలర్‌గా నియమిస్తూ ఆర్డీఓ నియామకపత్రాన్ని అందజేశారు.

ఎపి జెన్‌కో డిఎస్‌పిగా నాగేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ: ఏపీ జెన్కో డిప్యూటీ సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్‌పి) గా బలివాడ నాగేశ్వరావు సోమవారం గుణదలలోని విద్యుత్ సౌదా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన పార్వతీపురంలో ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) వింగ్‌లో డీఎస్పీగా పనిచేస్తూ ఏపీ జెన్కోలో డీఎస్పీగా బదిలీపై వచ్చారు. గతంలో నాగేశ్వరరావు ఆక్టోపస్, అప్పా, ఇంటెలిజెన్స్, గ్రే హౌండ్స్ వంటి పలు విభాగాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు.

దుర్గమ్మ సన్నిధిలో స్పీకర్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు దుర్గమ్మను కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఖడ్గమాల సేవలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానంతరం ఆలయ అధికారులు సభాపతికి అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెంలో 'భారత రాజ్యాంగ విశిష్టత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విశ్వజ్యోతి సంస్థ - ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రంగాపురం కస్తూరిబాయి గాంధీ విద్యాలయం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయం నుండి 54 మంది పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 26వ తేదీన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ లీగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మహిళలు క్రీడా రంగంలో రాణించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. విజయవాడలో సోమవారం ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ లీగ్ ను శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ ఈ లీగ్ ద్వారా మహిళల్లో క్రీడల పట్ల ఆసక్తి మరింతగా పెరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వేదికగా ఇది మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ బోర్డు సభ్యులు ఎస్.సంతోష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడా అభివద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఛైర్మన్ డి.నవీన్ కుమార్, జాయింట్ సెక్రటరీ డి.సుధీర్, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుందరయ్య

ఒపిఎస్ పునరుద్ధరణకు పోరాడాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నందిగామ: సిపిఎస్ రద్దు , ఓపిఎస్ పునరుద్ధరణకు ఉపాధ్యాయులు పోరాడాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య పేర్కొన్నారు. యుటిఎఫ్ నందిగామ మండల నూతన కౌన్సిల్ సమావేశం కంచర్ల సుబ్బారావు భవనములో సోమవారం జరిగింది. యూటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రమణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలవాల సుందరయ్య మాట్లాడారు. అనంతరం యుటిఎఫ్ నందిగామ నూతన కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎంవిఎన్ఎస్ బెనర్జీ, గౌరవ అధ్యక్షులుగా ములుగు శ్రీనివాసరావు, సహ అధ్యక్షులుగా రామారావు, సహాధ్యక్షురాలుగా గిరి సుజా, ప్రధాన కార్యదర్శిగా గడ్డం లక్ష్మీనారాయణ, కోశాధికారిగా కార్యదర్శులుగా షేక్ నాగులు మీరా, ఎలమందయ్య, శ్రీనివాసరావు, వేల్పుల భూషణం, నరసింహ స్వామి, వేముల జ్యోతి, వెంకటేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా బండారు రామారావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కుంచం లక్ష్మీనారాయణ, జక్కనాచార్యులు, దేవర శ్రీనివాసరావు, కేతేపల్లి రామారావు, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ నమోదు గడువు పెంచాలి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వక్ఫ్ జాబితాలో ఉన్న భూములన్నిటినీ ఉమీద్ పోర్టల్ నందు చేర్చాలని, కేంద్ర ప్రభుత్వం విధించిన డిసెంబర్ 5 తుది గడువును ఆరు నెలల పాటు పొడిగించాలని ముస్లిం జెఎసి కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని ముస్లిం జెఏసి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆస్తుల నమోదులో సాంకేతిక సమస్యల వల్ల జాప్యం జరుగుతుందన్నారు. వక్ఫ్ బోర్డు సమాచార శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, సమావేశాలు నిర్వహించి మైనారిటీ వర్గాలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జామియాత్ అహిలే హడిస్ ప్రతినిధి నసీరు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: నేడు సమాజంలో సైబర్ క్రైమ్ పెను సవాల్‌గా మారిన నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు అన్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్‌లపై "సైబర్ సురక్ష" కార్యక్రమంపై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. సిపి మాట్లాడుతూ ఆన్లైన్‌లో వచ్చే పెట్టుబడుల మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, ప్రకటనలను చూసి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిసిపి కృష్ణప్రసన్న, ఎసిపిలు రాజశేఖర్, భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-జి.కొండూరు: మండలంలోని చెవుటూరు గ్రామనికి చెందిన గూడూరు బలరామిరెడ్డి (35) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బలరామిరెడ్డి జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏసి టెక్నీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉద్యోగానికి ముందు హోటల్ తదితర వ్యాపారాలు నిర్వహించి భారీగా అప్పులు చేశాడు. అప్పులు భారమై తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్ది సమయం తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి బలరామిరెడ్డిని వెంటనే మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.

శామ్‌సంగ్ ఆల్ట్రాసౌండ్ సిస్టమ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శామ్‌సంగ్ సాధారణ ఇమేజింగ్ కోసం తన సూపర్-ప్రీమియం, నెక్స్ట్-జనరేషన్ ఆర్20 అల్ట్రాసౌండ్ సిస్టమ్‌ను విడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎస్.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనాలు, అత్యుత్తమ ఇమేజ్ క్లారిటీ, వైద్యుడి సౌకర్యం, సామర్థ్యంపై దృష్టి సారించిన ఎర్గోనామిక్ డిజైన్‌ను కలపడం ద్వారా సాధారణ ఇమేజింగ్‌లో ఆర్20 ఒక పెద్ద ముందడుగుని సూచిస్తుందన్నారు. శామ్‌సంగ్ అత్యాధునిక క్రిస్టల్ ఆర్కిటెక్చర్ ఆధారంగా నిర్మితమైన ఆర్20, సాధారణ ఇమేజింగ్ అప్లికేషన్ల విస్తత శ్రేణిలో అద్భుతమైన చిత్ర ఏకరూపత, రిజల్యూషన్, లోతైన వివరాలను అందిస్తుందని తెలిపారు. దీని నెక్స్ట్-జెన్ ఇమేజింగ్ ఇంజిన్, శక్తివంతమైన జీపీయూ అల్ట్రా హై-డెఫినిషన్ ఓఎల్ఈడీ మానిటర్ కలయిక ప్రతి స్కాన్‌లో అత్యుత్తమ విజువలైజేషన్‌ను అందించి, క్లినిషియన్‌లకు మరింత విశ్వాసాన్ని కల్పిస్తుందని తెలిపారు.

డ్రైనేజీపై ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ కాలేజీ రోడ్డులో డ్రైనేజీలను ఆక్రమించడంతో మురుగు నీరు రోడ్లపైకి రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. స్థానికులు సమస్యను కొండపల్లి పురపాలక ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు దృష్టికి రావడంతో సోమవారం కొండపల్లి మునిసిపాలిటీ సిబ్బంది, జెసిబితో ఆక్రమించిన డ్రైనేజీలను తొలగించి, డ్రైనేజీ పూడికలు తీయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో పూడికలు తీయడానికి ఇబ్బందిగా ఉందన్నారు. డ్రైనేజీ లో చెత్త చెదారం పేరుకుపోయి డ్రైనేజీలు పొంగి రోడ్డుపైన రావడం తో స్థానికులు ఇబ్బందికరంగా ఉండటంతో ఆక్రమణలు తొలగిస్తున్నామని తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు .డ్రైనేజీలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని, ఇప్పటికే కొన్ని చోట్ల ఆక్రమించిన ప్రదేశాలు గుర్తించామని వాటిని కూడా త్వరలో తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరి జనార్ధన స్వామిదాసు, పులి దాసు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ యూనిట్ ఉత్పత్తులు ప్రారంభిస్తున్న దృశ్యం

సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకొని ఆర్థిక భద్రత పొందాలని సంఘ సేవకులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ పేర్కొన్నారు. సోమవారం పెడన పట్టణ గూడూరు రోడ్‌లో గల సోలార్ విజన్ ఎనర్జీ కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సోలార్ వినియోగం రోజురోజుకి పెరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పియం సూర్య ఘర్ యోజన పథకం ఎంతో ప్రయోజన కరంగా ఉందని అతి తక్కువ పెట్టుబడితో 25 సంవత్సరాల వారంటీతో ఈ పథకం దేశవ్యాప్తంగా ఎన్నో సేవలందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరు సౌర శక్తిని వినియోగించు కోవాలన్నారు. సోలార్ ఇంటి నిమిత్తం కాకుండా వాణిజ్య వ్యాపారాలకు కూడా బాగా ఉపయోగ పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు మరింత ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో సోలార్ విజన్ ఎనర్జిస్ ప్రొపెటర్ మొహమ్మద్ ఉస్మాన్ భాషా, కాళీ బేకరీ కోటి, బీజేపీ రాము, శ్రీధర్, స్టైల్ మోహన్ తుమ్మల వర ప్రసాద్, అంకాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోనె సంచులు, లారీల కొరత లేకుండా చూడాలి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో మండలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరిపడ గొనె సంచులు, సకాలంలో ధాన్యం బస్తాలు మిల్లుకు పంపడా నికి లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకపక్క వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, గోనెసంచులు, లారీలు అందుబాటులో ఉంచాలని కోరారు.

చదరంగం పోటీల్లో డా॥కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో డా॥కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు చదరంగం పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్, సత్యరామ్, జ్యోతి, ప్రశాంతిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో ఎం.దియాన్ సుధాన్స్ ఎం.దినేష్‌శ్రీరెడ్డిలు బహుమతులు సాధించడం గొప్ప విషయన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం : మంత్రి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని సుల్తా నగరం నుండి ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామం వరకు నాబార్డు నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి గ్రామంలో శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు రూ.కోటి నాబార్డు నిధులతో 1.350 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఘంటలమ్మపాలెంలో నాబార్డు నిధులు రూ.75 లక్షల వ్యయంతో రహదారి అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రూ.50 కోట్ల నిధులను ఖర్చు చేసి సీసీ రోడ్ల నిర్మాణం వంటి వివిధ అభివద్ధి పనులను చేపట్టామన్నారు. గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పూర్తి చేశామని, త్వరలో మహాత్మా గాంధీ

జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డ్రైనేజీలు నిర్మిస్తామని, ఇంటింటికి తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ల వరుసతో విస్తరించి అభివద్ధి చేయనున్నట్లు తెలిపారు. మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), కాగిత వెంకటేశ్వ రరావు, గొర్రెపాటి గోపీచంద్,లంకే నారాయణ ప్రసాద్, గోపు సత్యనారా యణ, దక్షిణ మండల తహసీల్దారు మధుసూదనరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌పై అవగాహన

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్ట్ కోసం సెలెక్ట్ అయిన విద్యార్థులకు మెంటల్ ఎబిలిటీలో అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్ అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో ఎంబివికె విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో అన్ని స్కూళ్లకు యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెటీరియల్‌ని అందించామన్నారు. పిల్లలు మరింత మంచి మార్కులు సంపాదించడానికి భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా పాల్గొనేందుకు ఉపయోగు డతాయని అన్నారు. శ్రీధర్ అకాడమీ డైరెక్టర్ శ్రీధర్, నాగార్జున యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ లెనిన్ బాబు అవగాహన కల్పించారు. అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు మాట్లాడుతూ డిసెంబ రులో జరిగే అమరావతి బాలోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సాంబి రెడ్డి, అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామరాజు, జెవివి నాయకులు శ్రీనివాస్, టి.క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరీ

విజయవాడ : మూడు దశాబ్దాలకుపైగా సంగీత రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న శ్రీ సద్గురు సంగీత సభ 32వ వార్షిక సంగీత మహోత్సవాలు స్థానిక శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నత్య కళాశాల ఆవరణలోని గోకరాజు లైలా గంగరాజు కళావేదికపై సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు సోమవారం రాత్రి జరిగిన గాత్ర కచేరీలో వి.దీపిక, వి.నందిక (గాత్రం), బి.వి.దుర్గాభవాని (వయొలిన్), బుర్రా శ్రీరామ్ (మదంగం), ఎస్.ఎ.ఫణి (ఘటం) కచేరీ వీనుల విందుగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఘంటసాల కాలేజీ ప్రిన్సిపాల్ సి.జ్యోతి ర్మయి తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్ర మాన్ని "సభ" అధ్యక్షులు బి.వి.ఎస్.ప్రకాష్, ఉపాధ్యక్షులు బి.హరిప్రసాద్, కార్యదర్శి పోపూరి గౌరీనాథ్, కోశాధికారి విష్ణుభొట్ల రామ సుబ్రహ్మణ్యం, సభ్యురాలు పి. గాయత్రీ గౌరీనాథ్ పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమాలు ఈనెల 30వతేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ఆకట్టుకున్న తెలుగు, హిందీ సినీ సంగీత కచేరి

విజయవాడ : ఇందిరా ఈవెంట్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్‌లో 'రసమయ సంగీత విభావరి' (కరోకే) జరిగింది. బాలాజీ కుమార్, వాస్తు పండిట్ తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సీత, రహీమా, వి.కామేశ్వరి, నాగేంద్రరావు, సువర్ణ లక్ష్మి, రామానుజచార్యులు తదితర ఔత్సాహిక గాయనీ గాయ కులు తెలుగు, హిందీ సినీ గీతాలు మధురంగా ఆలపిం చారు. స్టూడియోస్ అధినేత సూర్య 'ట్రాక్' సమకూ ర్చారు. వెంకట విశ్వనాథ్ కార్యక్రమానికి ఆత్మీయ సహకారం అందించారు.

అలరించిన సంగీత విభావరి

విజయవాడ : మహా గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి మాసో త్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై సినీ సంగీత విభావరి జరి గింది. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, ఆదిలీలా ఫౌండేషన్, తెలుగు కళావాహిని, డా. జి ఆర్ కె – పోలవరపు సాంస్కతిక సమితి, శ్రీకళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కచేరీలో కోట వెంకటేశ్వర్‌రెడ్డి, కె డేవిడ్ రాజు, నాగమణి, వెంకట్, రంజాన్ బీ, చంద్రశేఖర్, కొండేటి శ్రీదుర్గానాగమణి, ఎం.మీనాకుమారి ఆలపించిన ఆయా సినిమాల్లోని పాటలు రంజింప చేశాయి. చింత కాయల చిట్టిబాబు, పరుచూరి విజయలక్ష్మి, ప్రసూనా రామన్, బోడే ఆంజనేయరాజులు పర్యవేక్షించారు.

రజితకు 'భారత స్ఫూర్తి కిరీటి' పురస్కారం

రజితను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్న వరం) : మండలం లోని దావాజీ గూడెంలో గల హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీగా పనిచేస్తున్న సంకాబత్తుల రజిత వెంక ట్కు, సమాజసేవ, మానసిక వికాస కేంద్రం ద్వారా అందించిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన 'భారత స్ఫూర్తి కిరీటి' జాతీయ పురస్కారం వరించింది. ఈ పురస్కారాన్ని తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రముఖులు ఈ పురస్కారాన్ని విజయవాడలో ఆదివారం అందించారు. ఈ సందర్భంగా రజిత వెంకట్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఈ పురస్కారంతో భవిష్య త్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగేందుకు తనకు స్ఫూర్తినిచ్చిందని అన్నా రు. ఈ సందర్భంగా రజిత వెంకట్‌కు పలువురు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

నేడు '75 సంవత్సరాల రాజ్యాంగం అమలు'పై స్టడీసర్కిల్

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : "75 సంవత్సరాల రాజ్యాంగం – అమలు" అనే అంశంపై గన్నవరం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 25 మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు గన్నవరం ఎన్ జి ఓ హెూంలో నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ కన్వీనర్ మరీదు వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ స్టడీ సర్కిల్ కు ప్రధాన వక్తగా హైకోర్టు న్యాయవాది, ఐలు రాష్ట్ర కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు పాల్గొంటారని, అలాగే ముఖ్య అతిథులు గా ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు, గన్నవరం బాలోత్సవ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ స్టడీ సర్కిల్లో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల ఉద్యో గ, ఉపాధ్యాయ, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వెంకటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : గౌడ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవల నియామకులైన చల్లపల్లి మండలం వెలివోలు దానికి చెందిన బొల్లా వెంకటేశ్వరరావుగౌడ్‌ను స్థానిక గౌడ పాలెం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చల్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, గీత సంఘం అధ్యక్షుడు వేముల సాయిబాబులు వెంకటేశ్వర గౌడ్‌ను పూలమాలలు దుశ్శలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వేముల హరికష్ణ,టిడిపి నేత బెల్లంకొండ అర్జున్ రావు, పామర్తి నాని, లుక్క రాఘవులు మురారి సత్యనారాయణ, వెలివోలు ప్రముఖులు బొల్లా నరసింహారావు (పెద్దబ్బాయి), తలశిల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దు : తహశీల్దార్

ప్రజాశక్తి-చల్లపల్లి : తుపాను ఆందోళనతో రైతులు ధాన్యాన్ని దళారుల పాలుచేసుకోవద్దని చల్లపల్లి తహశీల్దార్ డి.వనజాక్షి రైతులకు సూచించారు. చల్లపల్లి మండలం కొత్త మాజేరు వద్ద సోమవారం జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు, యంత్రంతో వరి కోతలు కోయిస్తున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. తుఫాను ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చు న్నారు. హడావుడిగా కోతలు పూర్తిచేసిన వారు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని చెప్పారు. ధాన్యం తేమ శాతం తగ్గించు కుని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలని కోరారు. తేమ శాతంలో ఇబ్బందులు ఎదురైనా, మిల్లర్లు త్వరలో కోత విధించినా, ఎటువంటి సమస్యలు తమను సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి షష్టి మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 25వ తేదీ మంగళవారం నుండి గురువారం వరకుషష్టి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు.

మీకోసం అర్జీలు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మీకోసంలో ఫిర్యాదు అందించిన అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సంబధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశాలలో సోమ వారం నిర్వహించారు. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ డి కె బాలాజీ,డిఆర్‌ఓ కే.చంద్రశేఖర రావు,కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డిఎస్పి సి హెచ్.రాజా,సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమిదిని సింగ్ లు పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలక్టర్ మీ కోసంలో ప్రజలు అందించిన అర్జీల పరిష్కారం, అర్జీదారులకు అందించిన జవాబులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా,పోలీస్ శాఖ,పంచాయతీ శాఖల్లో అర్జీలు రీ ఓపెన్ అవ్వడంపై కలక్టర్ తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.యుగంధర్, డి ఎస్ ఓ జి.మోహన్ బాబు, పంచాయతీ రాజ్ ఎస్ ఈ,రమణరావు, డ్వామా పి డి.శివ ప్రసాద్ యాదవ్, డిఆర్‌డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా పంచా యతీ అధికారి డాక్టర్ జె.అరుణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో పరిష్కరిస్తాం : ఎస్‌పి

సమయబద్ధంగా, పారదర్శకంగా ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో పరిష్కరిస్తాం అని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు,అన్నారు.జిల్లా పోలీస్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమ ంలో ఎస్పీ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఫిర్యాదులను ప్రత్యక్షంగా స్వీకరిస్తూ వాటికి చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలు సమస్య ఆధారంగా సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేసి చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

పారా స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రైల్వే స్టేడియంలో డివిజనల్ పారా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజయవాడ ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ.ఎడ్విన్, విజయవాడ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఎ.వి.ఎస్.కె.ప్రసాద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎడ్విన్ మాట్లాడుతూ భారతీయ రైల్వేలలో సహాయక, సాధికారతతో కూడిన వాతావరణాన్ని పెంపొందించడంలో సిబ్బంది నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ అవగాహన కల్పించడం పారా స్పోర్ట్స్ మీట్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంఓల డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ బెజవాడ ఎం దినేష్ కుమార్, సీనియర్ డిపిఓ, బెజవాడ ప్రేమ్ కుమార్ లకావత్ పాల్గొన్నారు.

శ్రీరామ్ సుబ్బారావుకు అవార్డు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు గత 75 సంవత్సరాలుగా బంగారపు ఆభరణాల వ్యాపారంలో విశేష సేవలందిస్తున్నందుకు ఏపీ జెమ్ అండ్ జ్యువెలరీ ఫెయిర్, ఏపీ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ 'ఉత్తమ అవార్డు'ను అందుకున్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు సోమవారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. శ్రీరాం సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ప్రతినిధులు శ్రీరాం సుబ్బారావుని ఘనంగా సన్మానించారు.

అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఎమ్మెల్యే సుజనా చౌదరి నిర్దేశత్వంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. సోమవారం భవానీపురం హెచ్ బి కాలనీలోని విఎంసీ కళ్యాణ మండపంలో జరిగిన ప్రజా దర్బార్‌లో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు.

ఆలిండియా పోటీలకు శ్రీలక్ష్మి, వరలక్ష్మి

ప్రజాశక్తి-మైలవరం: ఆలిండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు మద్రి శ్రీలక్ష్మి, కంపా వరలక్ష్మి ఎంపికయ్యారు. పుల్లూరు (విసి)లోని ఎంపిపి స్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న మద్రి శ్రీలక్ష్మి, వెల్వడం(టిఆర్) లోని స్కూల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ కంపా వరలక్ష్మి ఈ నెల 22న విజయవాడలో ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని మొదటి స్థానంలో నలిచారు. 2025-26లో జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయీస్ పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

మద్దతు ధరకు పెసలు, మొక్కజొన్న కొనాలి

రైతు, కౌలురైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-వీరులపాడు: మొక్కజొన్న, పెసలును మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనాలని కోరుతూ జుజ్జూరు, చట్టన్నవరం, చౌటుపల్లి, వీరులపాడు గ్రామాల్లోని రైతులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఆందోళనకు ఎపి రైతు సంఘం, కౌలురైతు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు చనుమోలు సైదులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపున ప్రకృతి వైపరీత్యాలతో, మరోవైపున పండిన పంటకు గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న ,పెసర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినా మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నను క్వింటా 2400 కొనుగోలు చేస్తుండగా మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కలిసి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పెసలు కొనుగోలు చేయకపోవడం శోచనీయమన్నారు. దీనివల్ల రైతులు క్వింటాకు 600 చొప్పున ఎకరానికి రూ.12 వేల వరకు నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పెసలును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు

టాటా ఇన్నోవేషన్‌తో పిబి సిద్ధార్థ ఒప్పందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సోమవారం కళాశాలలోని వెబినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పంద పత్రంపై ప్రిన్సిపాల్ డా. మేకా రమేశ్, విజయవాడ ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.కృష్ణన్ సంతకాలు చేశారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే యువతకు, అంకుర సంస్థలను ఏర్పాటు చేసే ఆలోచన ఉన్న విద్యార్థులకు ఈ ఇన్నోవేషన్ హబ్ ద్వారా తగిన శిక్షణ ఇస్తామని వారన్నారు. విద్యార్థుల ఆలోచనలను స్టార్టప్ లుగా ఆవిష్కరించడానికి వేదిక కల్పిస్తామని చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ బూట్ క్యాంప్ సభ్యత్వం, శిక్షణ అందిస్తామని చెప్పారు. ఒక్కో కుటుంబం నుండి ఒకరైనా పారిశ్రామికవేత్త తయారయ్యేలా టాటా ఇన్నోవేషన్ హబ్ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కో-వర్కింగ్ స్పేస్, ప్రోటోటైప్, ల్యాబ్ సపోర్ట్ అంశాల్లో సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, ఉపాధి కల్పనాధికారి కావూరి శ్రీధర్, డేటా సైన్స్ విభాగాధిపతి ఉదయశ్రీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వీరులపాడు: వెల్లంకి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకునే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించామని, తూకంలో పారదర్శకత పాటిస్తూ చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు జోగేంద్ర ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు కొండగట్టు శ్రీనివాసరావు, భారతరెడ్డి, ఎర్రగుంట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు కౌన్సిల్ అవకతవకలపై విచారించాలి

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన కొన్ని అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు షేక్ హుసేన్, నాళ్లా సురేంద్ర, మూడు దుర్గారావు, మహిళా కౌన్సిలర్ కస్తూరి భాయి భర్త గత్తం నాగేశ్వరరావు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీఓ మాధురికి వినతిపత్రం అందజేశారు. చైర్పర్సన్ అనైతికంగా వ్యవహరిస్తున్నారని, వైసిపి కౌన్సిలర్లను డిస్క్వాలిఫై చేసినా వారిని కొనసాగిస్తున్నారని, నగర పంచాయతీ నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని, సాంకేతికపరమైన అంశా లు పూర్తిచేసుకుని కౌన్సిల్లోకి వచ్చిన రూ. 2.50 కోట్ల టెండర్ల పనులను నిలుపుదల చేసి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.

మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కంటి సమస్యలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మధుమేహ వ్యాధిగ్రస్తులు సకాలంలో క్రమం తప్పకుండా మధుమేహ పరీక్షలు చేయించుకోకుండా అశ్రద్ధ చేస్తే డయాబెటిక్ రెటినోపతి కారణంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని విజయవాడ ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వైద్యులు, విట్రియో రెటినల్ సర్వీసెస్ అసోసియేట్ ఆప్తాల్మాజిస్ట్ డాక్టర్ ఆదిత్య కపూర్ తెలిపారు.

సోమవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ డయాబెటిక్ రెటినోపతి వల్ల చూపు కోల్పోయే ప్రమాదముందన్నారు. డయాబెటిక్ రెటినోపతి ముందస్తు గుర్తింపు లక్షణాలు లేకుండా వద్ధి చెందుతుందని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయటం వల్ల ఈ వ్యాధిని గుర్తించి చికిత్సను అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. డయాబెటిక్ రెటినోపతి ప్రారంభంలో గుర్తించలేకపోయినా కాలక్రమేణ దీని లక్షణాలు దృష్టి పైకి కిందకు ఊగుతున్నట్లు, మసకగా, చూపులో వ్యత్యాసం, చీకటిమయంగా, దృష్టిని కోల్పోవటం, వస్తువులు అస్పష్టంగా కనిపించచటం వంటివి బయటపడతాయని చెప్పారు. మధుమేహం ఉన్నవారు దృష్టిని కోల్పోకుండా ఉండేందుకు రెటీనాలో వచ్చే మార్పులను గమనించడానికి క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

సీనియర్ డిఒఎంగా సురేష్‌రెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

విజయవాడ రైల్వే డివిజన్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా ఎ.సురేష్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. రైలు కార్యకలాపాలు, భద్రతా ప్రణాళిక, పరిపాలనా నాయకత్వంలో విస్తత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఆయన తన కెరీర్‌ను సనత్ నగర్‌లో ఏరియా ఆఫీసర్‌గా ప్రారంభించారు.

రైల్వే ప్రయాణీకుల వస్తువులు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ప్రభుత్వ రైల్వే పోలీసులు ఆదివారం జరిగిన రెండు వేర్వేరు సంఘటనలలో ప్రయాణికులకు చెందిన రూ.11 లక్షలకు పైగా విలువైన వారి వస్తువులను తిరిగి విజయవంతంగా అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు ఘటనలలోనూ రైల్వే, జిఆర్ పోలీసులు సకాలంలో చాకచక్యంగా స్పందించి ప్రయాణికుల విలువైన వస్తువులను వారికి అందజేయడం ద్వారా ప్రయాణికుల భద్రత పట్ల తమ నిబద్ధతను మరోసారి ప్రదర్శించిన్నట్లు వెల్లడించారు. తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో బి.విశ్వనాథ్ రెడ్డి అతని భార్య అన్నవరం నుంచి విజయవాడకు ప్రయాణించే క్రమంలో భోగిలో రెండు ట్రాలీ బ్యాగులు వదిలిపెట్టారు. సుమారు 8 లక్షల రూపాయల విలువ కలిగిన బంగారు వస్తువులు ఉన్న ఆ బ్యాగులను తిరిగి పోలీసులు అప్పగించారు. తిరుపతికి చెందిన గోపాలకృష్ణ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో రేణిగుంట నుంచి తెనాలికి ప్రయాణించారు. ఈ క్రమంలో తన బంగారు బ్రాస్లెట్ పోయినట్లు రేణిగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. టిఎంఆర్ గార్డ్ సాయిరామ్ విజయవాడ రైల్వే పోలీసులను సంప్రదించి తనకు రేణిగుంట రైల్వే స్టేషన్‌లో బంగారు బ్రాస్లెట్ దొరికిందని తెలియజేశారు. దీంతో విజయవాడ రైల్వే పోలీసులు రూ. 3 లక్షల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను గోపాలకృష్ణకు అప్పగించారు. ఈ రెండు కేసులలోను రైల్వే, జిఆర్ సిబ్బంది శ్యామ్ త్రిందరావ్, ఎం శ్రీనివాసులు, మాకత్ లాల్ నాయక్, భాస్కర్‌రావు సేవలను ఉన్నతాధికారులు కొనియాడారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.